01ATP24F_01ATP24F.qxd 24-02-2024 PM 11:59 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 25 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

బ్రహ్మాండ నాయకుని బ్రహ్మ రథోత్సవం

❖ భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం

రథోత్సవ దృశ్యం

శ్రీవారిని దర్శించుకున్న దీపిక వేణురెడ్డి

ఎంపి అభ్యర్థి శాంతమ్మ, బలరాంరెడ్డి

రథోత్సవంలో భారీ జనం

హిందూపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీపేటా వేంకటరమణస్వామి బ్రహ్మరథోత్సవం వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలోని మెయిన్‌బజార్‌లో వున్న శ్రీవారి ఆలయంలో వేకువజాము నుండే విశేష అభిషేకాలు, పూజలు, అర్చనలు జరిగాయి. తిరుప్పావై సేవ నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ భగీరథ నవీన్ ఆధ్వర్యంలో వేడుకలు భారీ ఎత్తున అట్టహాసంగా ఏర్పాటు చేశారు. కొల్హాపూరి మహాలక్ష్మి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ విగ్రహాలను పల్లకిపై గోవింద నామస్మరణ మధ్య భక్తులు మోసుకువచ్చి రథంపై అధిష్టింపచేశారు. అనంతరం మధ్యాహ్నం వేలాది మంది భక్తులు గోవింద గోవిందా అంటూ రథంను ముందుకు లాగారు. మెయిన్‌బజార్ నుండి గాంధీ సర్కిల్ వరకు తీసుకొచ్చి సాయంత్రం మరలా ఆలయం వరకు తీసుకువెళ్లారు. ఈ వేడుకల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఆమె భర్త గుడ్డంపల్లి వేణురెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా వైసిపి ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, జిసి శ్రీధర్, ఉదయ్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టిడిపి ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, సురేంద్ర, బాలాజీ, పట్టణ అధ్యక్షులు రమేష్, రాయల్ గోపాల్, తదితరులతో పాటు ఇఒ నరసింహమూర్తి, వెంకటేష్ పాల్గొన్నారు. బెంగుళూరు రోడ్డులోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం అన్నదాన కమిటీ అధ్యక్షులు డిఇ రమేష్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

కన్నులపండుగలా శ్రీ కొండమీదరాయుడు రథోత్సవం

గోవిందనామస్మరణతో మారుమ్రోగిన బుక్కరాయసముద్రం

సూర్యప్రభావాహనం పై ఊరేగుతున్న శ్రీవారు

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

శ్రీ కొండమీద వెంకటరమణస్వామిరథోత్సవం అత్యంత వైభవంగ శనివారం నిర్వహించారు.శ్రీ వారికి తెల్లవారు జామున 4 గంటలకు బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మినారాయణస్వామి దేవాలయంలో శ్రీ కొండమీదరాయుడుకి శ్రీదేవికి భూదేవి తో కళ్యాణోత్సవం కమనీయంగా సాగింది.అనంతరం శ్రీ వారిని సూర్యప్రభ వాహనం పై వేదపండితులు మంత్రోచ్చారణ, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చి రథం పై కొలువుదీర్చారు రథం ముందు హోమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రథన్నివాసవి కన్యక పరమేశ్వరి ఆలయం నుంచి ఆంజనేయస్వామి దేవాలయం వరకు లాగి సాయింత్రం అక్కడ నుండి బ్రహ్మణవీది వరకు లాగి తిరిగి యధాస్థ స్థలంలో తీసుకొచ్చి పెట్టారు.ఈ రథోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గోవింద నామస్మరణతో మారుమ్రోగింది.శ్రీ కొండమీదరాయుడు వెలసిన దేవరకొండ పైకి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.రథోత్సవంకు వచ్చిన భక్తులకు ఆత్మకూరు మండలం పాపంపల్లి గ్రామ వాస్తవ్యులు పి.జయమ్మ,పి.బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో వారి కుమారులు రమేష్‌రెడ్డి అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,వైసీపీ యువజన నాయకుడు ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ,సర్పంచు పార్వతి,జడ్పిటీసీ నీలం భాస్కర్,ఎంపీపీ సునీత,జెసీఎస్ మండల కన్వీనర్ పసులూరు బయపరెడ్డి,తోపాటు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు

❖ అనంతపురం టిడిపి ఆఫీసుపై రాళ్లు..
❖ పెనుకొండలో రెచ్చిపోయిన బికె వర్గీయులు
❖ ప్లెక్సీలు చించివేత, జెండాలు దగ్ధం
❖ మడకశిరలో రాజీనామాల పర్వం..
భగ్గుమ్మన్న గుండుమల తిప్పేస్వామి వర్గం
❖ కళ్యాణదుర్గంలో ప్లెక్సీల చించివేత

పెనుకొండలో నిరసన వ్యక్తం చేస్తున్న బికె.వర్గీయులు

అనంతపురంలో టిడిపి కార్యాలయంపై రాళ్ల దాడి చేసిన దృశ్యం

అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్టీ అధిష్టాన వర్గం రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శనివారం అధికారికంగా అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో తమ నేతలకు టికెట్లు రాలేదని అనంతపురం జిల్లాలో పలు చోట్ల తెలుగు తమ్ముళ్లు నిరసనకు దిగారు. ప్లెక్సీలు చించివేశారు. నిప్పు పెట్టి జెండాలను కాల్చి వేశారు. పార్టీ కార్యాలయంపైనే దాడి చేసిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. మడకశిర, శింగనమల స్థానాల్లో అయితే మరో ఇండిపెండెంట్ అభ్యర్థులను బరిలో దింపి గెలిపించుకుని చంద్రబాబు నాయకుడికి కానుకగా ఇస్తామని కూడా ప్రకటనలు చేయడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 శాసన సభ స్థానాల్లో 9 శాసనసభ స్థానాలకు తెలుగుదేశం పార్టీ అధిష్టాన వర్గం అభ్యర్థులను ప్రకటించింది. అనంతపురం అర్బన్, ధర్మవరం, కదిరి, గుంతకల్లు, పుట్టపర్తి స్తానాలకు మాత్రం పెండింగ్ పెట్టింది. జనసేన బిజెపి పొత్తుల్లో భాగంగా కొన్ని స్థానాలను కేటాయించే అవకాశం ఉన్నందున పొత్తుల్లో భాగంగా చర్చలు పూర్తి కానందున వాటికి అభ్యర్థులను ప్రకటించకుండా పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తోంది. అయితే శనివారం టిడిపి రాష్ట్ర కార్యాలయంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు కలిసి అభ్యర్థులను ఒకవైపు ప్రకటించగా టికెట్లు దక్కిన వాళ్లు ఆనందానికి గురికాగా, టికెట్లు రాని మద్దతు దారులు ఆందోళనకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా శింగనమల స్థానం బండారు శ్రావణిశ్రీకి కేటాయించడంతో శింగనమల నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు మద్దతు దారులు ఆక్రోశంతో అనంతపురంలోని టిడిపి కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. కార్యాలయంపై రాళ్లతో దాడి చేసినట్లు సమాచారం. కార్యాలయం వద్ద ప్లెక్సీలు కూడా చించివేసి డౌన్‌డౌన్ చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ నిరసన చేశారు. టికెట్ బండారు శ్రావణిశ్రీకి ఇచ్చే టట్లు అయితే ఇన్నేళ్లు మాతో ఎందుకు ఖర్చు పెట్టించావంటూ ఇదెక్కడి న్యాయం అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో తగిన గుణపాఠంచెబుతామంటూ హెచ్చరికలు చేశారు. అదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథితోపాటు పార్టీ నాయకురాలు సవితమ్మ పెనుకొండ టిడిపి టికెట్ ఆశించింది. పార్టీ అధిష్టాన వర్గం సవితమ్మకు టికెట్ కేటాయించడంతో

మిగతా 3లో...

కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనించ చేస్తా

- 2029లో మళ్లీ సురేంద్రబాబు కావాలి అనే విధంగా అభివృద్ధి చేస్తా - కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు వెల్లడి

- ఉన్నం హనుమంతరాయ చౌదరి, ఉమా మహేశ్వరనాయుడులతో కలిసి ముందుకెళ్తా..

అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో

కళ్యాణదుర్గం శాసనసభ స్థానాన్ని ఆదర్శమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానని, 2029 ఎన్నికల్లో సురేంద్రబాబు మనకు కావాలని ప్రజలు అనుకునే రీతిలో వెనుకబడిన కళ్యాణదుర్గంను తీర్చి దిద్దుతానని, కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్తి అమిలినేని సురేంద్రబాబు వెల్లడించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. ప్రజలకు అండగా నిలబడి అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, ప్రజల ఆశయాలను నెరవేరుస్తానని ఆయన వెల్లడించారు. శనివారం టిడిపి అధిష్టాన వర్గం ప్రకటించిన జాబితాలో సురేంద్రబాబు పేరు రావడంతో అనంతపురంలోని కోర్టురోడ్డులో ఉన్న ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయం వద్ద టిడిపి కార్యకర్తలు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు. సురేంద్రబాబు అనుచరులు, మద్దతు దారులు అనందోత్సవాల్లో మునిగి తేలాలు. ఈ సందర్భంగా సురేంద్రబాబు తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. నాకెప్పుడూ ప్రజలతోనే సంబందాలు ఉంటాయని, ప్రజల సమస్యలను తమవంతుగా పరిష్కరించేందుకు కృషి చేస్తూ ఉంటానన్నారు. కళ్యాణదుర్గం స్థానానికి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగేందుకు అవకాశం కల్పించిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, యువనాయకుడు నారా లోకేష్, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, టిడిపి రాష్ట్ర అద్యక్షులు అచ్చన్నయుడుకు తాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి నేతృత్వంలో అక్కడ పార్టీ బలోపేతం కోసం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు 40 ఏళ్లపాటు ఎంతో కృషి చేశారన్నారు. సీనియర్ నేత హనుమంతరాయ చౌదరి ఆశీస్సులను తీసుకుని ముందుకెళ్తానన్నారు. కళ్యాణదుర్గం టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు నాలుగున్నర సంవత్సరాల కాలంలో పార్టీ కోసం ఎంతో కృషి చేశారని, ఆయన సహకారం కూడా తీసుకుని ఎన్నికల్లో ముందుకెళ్తానని ఆయన తెలిపారు. హనుమంతరాయ చౌదరి, ఉమామహేశ్వరనాయుడు మద్దతు దారులను కూడా కలుపుకుని ఎన్నికల్లో ముందుకెళ్తానని పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని సురేంద్రబాబు వెల్లడించారు. కళ్యాణదుర్గంలో ఇల్లు కూడా నిర్మిస్తున్నానని, ఇక నుంచి అక్కడే నివాసం ఉంటానని ఆయన వెల్లడించారు. కులమతాలకు అతీతంగా తాను ఎప్పటి నుంచో సేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చానని, ఇక నుంచి కళ్యాణదుర్గం ప్రాంతంలో సేవా కార్యక్రమాలు ఎక్కువ చేసేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

టీడీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థిగా 7వ సారి పయ్యావుల కేశవ్

-ప్రకటించిన పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

-ఆరుసార్లు పోటీచేసి నాలుగుసార్లు గెలిచిన పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా ఆ పార్టీ సీనియర్ నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ వరుసగా 7వ సారి బరిలో నిలువనున్నారు. టీడీపీ-జనసేన పొత్తుగా భాగంగా శనివారం ఉమ్మడి అభ్యర్థుల జాబితాలను ఆయా పార్టీల అధినేతలు నారా చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ విడుదల చేయగా ఉరవకొండ స్థానం నుండి టీడీపీ అభ్యర్థిగా పయ్యావుల కేశవ్ పోటీ చేయనున్నారు. 1994 నుంచి 2019 వరకు ఆరుసార్లు అసెంబ్లీ స్థానానికి పోటీ చేసిన పయ్యావుల కేశవ్ 1994, 2004, 2009, 2019 ఎన్నికల్లో విజయం సాధించగా 1999, 2014 ఎన్నికల్లో ఓడిపోయారు. 1994లో రాజకీయాల్లోకి అడుగుపెట్టి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆయన తన సమీప ప్రత్యర్థి, ఇండిపెండెంట్ అభ్యర్థి అయిన వై.శివరామిరెడ్డిపై 17,691 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య 3వ స్థానంలో నిలిచారు. 1999 ఎన్నికల్లో పయ్యావుల కేశవ్ ఓడిపోగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన వై.శివరామిరెడ్డి 8,501 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో పయ్యావుల కేశవ్ సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వై.విశ్వేశ్వరరెడ్డిపై 8,255 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2009 ఎన్నికల్లో పయ్యావుల కేశవ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వై.విశ్వేశ్వరరెడ్డిపై 229 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో పయ్యావుల కేశవ్ ఓడిపోగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వై.విశ్వేశ్వరరెడ్డి ఆయనపై 2,275 ఓటర్ల మెజార్టీతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో పయ్యావుల కేశవ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వై.విశ్వేశ్వరరెడ్డిపై 2,132 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

శింగనమల టిడిపి అభ్యర్థిగా

బండారు శ్రావణిశ్రీ

- సర్వేలలో జనం బండారు శ్రావణిశ్రీ వైపు మొగ్గు

- సానుభూతి.. నిత్యం ప్రజల్లో ఉండడం అనుకూలించాయి

సంబరాలు జరుపుకుంటున్న టిడిపి నేతలు

శింగనమల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌లు కలిసి శనివారం విడుదల చేసిన టిడిపి అభ్యర్థుల జాబితలో శింగనమల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారు శ్రావణిశ్రీకి అవకాశం కల్పించారు. శింగనమల రాజకీయాలకు ఓ ప్రత్యేక గుర్తింపు నీలం సంజీవరెడ్డి, తరిమెల నాగిరెడ్డి, అనంత వెంకటరెడ్డి లాంటి హేమాహేమీలైన రాజకీయ ఉద్దండులు పుట్టిన గడ్డ ఇది. ఈ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారో ఆ పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తూ ఉంటుంది. సర్వేల ఆధారంగా చంద్రబాబునాయుడు బండారు శ్రావణిశ్రీ వైపు మొదగ్గు చూపినట్లు తెలిసింది. 2019 ఎన్నికల్లో ఓటమి చెందినప్పటి నుంచి ప్రజల్లో ఉంటూ వారికి అండగా ఉండటం ఆమెకు కలిసి వచ్చింది. 2014 నాటికి అరంగేట్రం చేసిన బండారు శ్రావణిశ్రీ ఆమె కుటుంబం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీ వెంటనే నడుస్తోంది. దళిత మహిళ అయిన బండారు శ్రావణిశ్రీ ప్రచారంలో దూసుకుపోతుండటం ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తుండటంతో జిల్లా రాజకీయాల్లో సంచలనంగా మారింది. 3 ఏళ్లు క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జిఇల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ తుడిచిపెట్టుకుపోయిన

మిగతా 3లో...

ఆగ్రహావేశాలతో ఊగిపోతున్న

గుండుమల వర్గం

- పార్టీ పదవులకు మూకుమ్మడిగా రాజీనామాలు

- పార్టీకి కష్టపడ్డ నేతకు అధిష్టానం నమ్మించి, ముంచేసింది

టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో నాయకులు, కార్యకర్తలు చర్చిస్తున్న దృశ్యం

మడకశిర టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం అభ్యర్థి ఖరారు విషయంలో అధిష్టాన నిర్ణయాన్ని జీర్ణించుకోలేని ఎమ్మెల్సీ గుండుమల వర్గీం అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. ఆది నుంచి పార్టీకి అన్ని తానె అయి అండగా నిలిచి, కార్యకర్తలకు వెన్నుదన్ను నిలబడి పాలక వైకాపా నేతల అరాచకాలకు తెలుగు తమ్ముళ్లు బలికాకుండా అడ్డుగా నిలిచి పార్టీ బలోపేతంకు పాటు పడుతూ వస్తున్న తమనేత గుండుమలకు అధిష్టానం నమ్మించి మోసం చేసిందని ముక్తకంఠంతో ఆరోపించారు. మడకశిర టిడిపి అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌ను అధినేతప్రకటించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉంటున్న గుండుమల వర్గీయులు గమేఘాలపై శనివారం గుండుమల నివాసంకు చేరుకున్నారు. ఈ హఠాత్ పరిణ్యామాన్ని ఊహించని గుండుమల వర్గం నేతలు మూకుమ్మడిగా తమ పార్టీ పదవులకు రాజీనామాకు సిద్దపడ్డారు. తొలుత జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు

మిగతా 3లో...

గ్రూప్-2కు సర్వం సిద్ధం

- అభ్యర్థులు నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఆదివారం నిర్వహించనున్న ఏపిపిఎస్‌సి గ్రూప్-2 పరీక్షల కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి 1 గంట వరకు పరీక్షలు జరగుతాయని, అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్నారు. అభ్యర్థులు ఉదయం 9.30 నుండి 10 గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్‌తో కలిపి 10.15 గంటల వరకు అనుమతించ నున్నట్లు తెలిపారు. జిల్లాలో 111 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 32,391 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నా రన్నారు. జిల్లాలో పరీక్షల కోసం 38 మంది రూట్ ఆఫీసర్లు, 111 మంది లైజన్ ఆఫీసర్లు, మండల స్థాయి అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలు అనుమతి లేదు

గ్రూప్-2 పరీక్షకు ఎలాంటి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలు అనుమతి లేదన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి హాల్‌టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు తీసుకరావాలన్నారు. పరీక్షలు వ్రాసే దివ్యాంగుల కోసం గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే ఏర్పాట్లు చేశామన్నారు. వేసవి కావడంతో అభ్యర్థుల భద్రత కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు కల్పించామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ వుంటుంద న్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూల్ నెంబర్ 08554-220009 అందుబాటులో వుంటుందన్నారు. పరీక్ష మొదలైనప్పటి నుండి పూర్తయ్యే వరకు పరీక్షా కేంద్రాల నుండి అభ్యర్థులకు బయటకు వెళ్లేందుకు అనుమతి లేదన్నారు.

02ATP24_02ATP24.qxd 25-02-2024 AM 12:04 Page 1

జటాయుఘాట్‌ను పరిశీలించిన ఆలయ చైర్మన్

లేపాక్షి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

జటాయుఘాట్‌ను పరిశీలిస్తున్న ఆలయ చైర్మన్ రామానందన్

లేపాక్షి సమీపంలోని జటాయుఘాట్‌ను శనివారం లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో రెండు ఆలయాలు నిర్మాణానికి జటాయువు ఘాట్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. అయితే ఆ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. ఇటీవల ఆలయ చైర్మన్‌గా రామానందన్ బాధ్యతలు చేపట్టారు. జటాయువుఘాట్ విషయాన్ని రామానందన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అందుకు సంబంధించిన సమాచారం సేకరించి టిటిడి అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో ముళ్లపొదలతో నిండిన జటాయువుఘాట్ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. ప్రస్తుతం అక్కడ చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.

హిందూపురం అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా బాలకృష్ణ

- హర్షం వ్యక్తం చేసిన తెలుగుయువత

లేపాక్షి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

సంబరాలు చేస్తున్న టిడిపి నాయకులు

హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నందమూరి బాలకృష్ణ ఎంపిక కావడం పట్ల మండల కేంద్రమైన లేపాక్షిలో తెలుగు యువత, జనసేన ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నందమూరి బాల కృష్ణను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, డిష్ మంజు, డైరీ శ్రీరామప్ప, బయన్నపల్లి రవి, క్షెత్రావలి, ఎన్‌బికె మూర్తి, జగన్, నాగ, బాలయ్య అభిమానులు, జనసేన నాయకులు బాలాజీ, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివామి దగ్ధం

దగ్ధమవుతున్న గడ్డివామి

విడపనకల్లు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రసూలమ్మకాలనీలో శనివారం విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. విడపనకల్లు గ్రామానికి చెందిన ఉప్పర ఆంజనేయులు అనే రైతు పశువుల కోసం తన ఇంటి పక్కనే ఖాళీ స్థలంలో గడ్డివామును వేశాడు. ఇంటి పక్కనే వున్న విద్యుత్ స్తంభాలతీగలు రాసుకుని గాలికి నిప్పురవ్వలు గడ్డివామిపై పడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్గిమాపకశాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే వారు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ సంఘటనలో దాదాపు 5 లక్షల రూపాయల విలువైన గడ్డి గద్ధమైందని ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందచేసి ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేసిన దృశ్యం

కుందుర్పి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కుందుర్పి మండల తహశీల్దారు కార్యాలయంలో శనివారం జగనన్న కాలనీ నిర్మాణాలకు సంబంధించి ఇంటి రిజిస్ట్రేషన్‌పత్రాలను తహశీల్దారు హనుమంతు, ఎంపిడిఓ చంద్రశేఖర్, జడ్పిటిసి సభ్యుడు రాధాస్వామి చేతుల మీదుగా పంపిణీ చేశారు.మండలంలోని గ్రామాల వారీగా కుందుర్పి 84, మాంతపురం 9, అపిలేపల్లి 11, మలయనూరు 3, బెస్తరపల్లి 1, కలిగులిమి 29, తెనగల్లు 71 తదితర గ్రామాలకు సంబంధించిన ఇళ్ల నిర్మాణ లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలను అందించినట్లు తహశీల్దారు తెలిపారు. జగనన్న ఇళ్ల నిర్మాణ కాలనీలలో తాగునీటి సౌకర్యం, విద్యుత్తు సదుపాయం వెంటనే కల్పిస్తున్నట్లు అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు తిప్పేస్వామి, వైస్ ఎంపిపి భీమారెడి ,డ విఆర్‌ఓ అజిత్, గ్రామ కార్యదర్శి మహబూబ్‌బాషా, గ్రామ సర్పంచు మారుతేశ్వరి రామ్మూర్తి, ఎంపిటిసి గంగమ్మ హనుమంతరాయుడు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందించిన ధర్మతేజ

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం శాసనసభ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అల్లుడు ధర్మతేజ భనివారం మహంతపురం రగామంలో కురుబ ఉమాపతి వైద్యం నిమిత్తం 10000వేలు ఆర్థిక సహాయంగా అందించారు. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తె లియజేశారు.

సంక్షేమ పథకాల అమలులో ఏపి నెంబర్

కార్యక్రమంలో పాల్గొన్న వేణురెడ్డి

లేపాక్షి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందని హిందూపురం నియోజకవర్గం వైకాపా నాయకులు వేణురెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన లేపాక్షిలో గడపగపడకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వారు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ లబ్దిదారులతో మాట్లాడారు. 90 శాతం హామీలు అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని మీరందరూ ఆశీర్వదించాలన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ రెండుమార్లు గెలిచినా నియోజకవర్గం అభివృద్ధిపై ఎలాంటి శ్రద్ధ కనబర్చలేదన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలన్నారు. నిరంతరం మీ మధ్యనే వుంటూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిరంతకం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, ఎంపిపిలు అంజన్‌రెడ్డి, లీలావతి, గ్రామ సర్పంచు ఆదినారాయణ, కో ఆప్షన్ సభ్యులు బషీర్, నాయకులు ద్వారకనాథ్‌రెడ్డి, చలపతి, ఇర్ఫాన్, మాధవరెడ్డి, నిస్సార్, బోర్ల అంజన్‌రెడ్డి, శ్రీనివాసులు, మోహన్, నరసప్ప, తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీహనుమంతరాయ స్వామి రథోత్సవం

రథాన్ని లాగుతున్న భక్తాదులు

బెలుగుప్ప, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని బూదిగుప్ప రామసాగ్రంలో ఘనంగా శ్రీహనుమంతరాయ స్వామి రథోత్సవం ఆ గ్రామానికి చెందిన సర్పంచు రామకృష్ణమ్మ, జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి శోభ మాట్లాడుతూ.. వేకువజామునే గంగపూజ, గోపూజ, శ్రీవారికి పంచామృతాభిషేకాలు, అలంకరణ, కుంకుమార్చన, పుష్ప రచన తదితరాలను నిర్వహించారు. రథాన్ని భక్తులు లాగుతూ జై శ్రీరామ్ అటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం పల్లకి సేవ, గడస్తంభం దీపారాధన, రాత్రికి వచ్చిన వారికి అన్నదాన సమర్పణ, రాత్రికి భక్తులతో భజన ఏర్పాటు చేస్తామని ఆలయ ధర్మకర్త తిమ్మారెడ్డి తెలిపారు. ఈ రథో త్సవానికి కూడేరు సిఐ శివరాముడు, బెలుగుప్పఎస్ఐ శివ, పోలీసు బందోబస్తుతో ఎలాంటివి జరగకుండా జాగ్రత్తలు పాటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, భక్తాదులు పాల్గొన్నారు.

ఘనంగా మైలార లింగేశ్వరస్వామి ఉత్సవం

స్వామిని అలంకరించిన దృశ్యం

అగళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో ఉన్న మైలార లింగేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను మూల విరాట్‌ను రంగురంగు పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు స్వాములను పిలిపించి స్వామిపై పాటలు పాడుతూ నృత్యం చేయించారు. దేవాలయ ప్రాంగణాన్ని మామిడి, అరటి తోరణాలతో అలంకరించారు. పంచామృతాభిషేకం, మహా మ ంగళహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహా మంగళ హారతి అనంతరం ఉత్సవానికి హాజరైన భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయండి

- మండల కన్వీనర్ బోయ లక్ష్మినారాయణ

గోరంట్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 26న పిసిసిన అధ్యక్షులు వైఎస్ షర్మిలారెడ్డి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారాన్ని అనంతపురం నుంచి మొదలు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయించిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల రెడ్డి, సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి, రుద్రరాజు, పల్లంరాజు, మాజీ మంత్రి శైలజానాథ్, నిజంగా గౌతమ్, కెటిశ్రీధర్ తదితర జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. దాదాపు లక్ష మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రైతులకు ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి, మైనార్టీలకు మహిళలకు అందరికీ అనుకూలమైనటువంటి మేనిఫెస్టో కాంగ్రెస్ పార్టీ విడుదల చేయబోతా ఉంది ఏపికి ప్రత్యేక హోదా ఇ వ్వగల పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే రాజన్న రాజ్యం మ ళ్లీ రావాలి అంటే షర్మిలమ్మతోనే సాధ్యం రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని రాజశేఖర్‌రెడ్డి కల షర్మిలమ్మతోనే సాధ్యమవుతాయని రాజశేఖర్ అభిమానులు, తిరిగి కాంగ్రెస్ పార్టీ గూటికి రావాలని కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఉంటదని, వైసీపీలో నాయకులకు విలువలేదన్నారు. అదే విధంగా ఎమ్మెల్యేలకు కూడా విలువ లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది. ఈ కార్యక్రమం నిర్వహజంచాలని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నరసింహులు, మండల కన్వీనర్ బోయ లక్ష్మినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి పిలుపునిచ్చారు.

నేడు ఏటి గంగమ్మ తల్లి తిరునాళ్ళు

ఉరవకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం గ్రామ సమీపంలోగల పెన్నానదీ పరివాహక ప్రాంతం వంతెన కిందివైపున వెలసిన ఏటి గంగమ్మతల్లి తిరునాళ్ళు స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మాఘమాసం బహుళ పాడ్యమి నేడు (ఆదివారం) జరుగనుంది. ప్రతి ఏడాది మాఘమాసం 3వ ఆదివారం అమ్మవారి జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుండగా పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయం ఆధ్వర్యంలో ఏటి గంగమ్మతల్లి ఆలయ కార్య నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉరవకొండ చుట్టుప్రక్కల మండలాల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా వేలాది ఈ ఉత్సవంలో పాల్గొని పెన్నానదీ పరివాహక ప్రాంతంలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మ వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇదిలా ఉండగా పెన్నానదీ పరివాహక పాత్రంలో అక్కడక్కడ గుంతల్లో మినహా నీరు లేకపోవడంతో భక్తులు పున్యస్నానాలు ఆచరించడానికి ఇబ్బందులు ఏర్పడనున్నాయి.

స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన వైవిఆర్

స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

గుత్తి మండలంలో తొండపాడు గ్రామంలో వెలసిన బొలికొండ శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కళ్యాణోత్సవం, రథోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు దేవస్థానం కమిటీ, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి కరుణాకటాక్షాల వల్ల ఈ ఏడాది భారీ వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార ్యక్రమంలో వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, జెడ్‌పిటిసి రాధికాయాదవ్, వైకాపా కన్వీనర్లు గోవర్ధన్‌రెడ్డి, హుసేన్‌పీరా, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, ఆలయ ఇఒ దేవదాస్, ఉత్సవ నిర్వహణ ప్రత్యేక అధికారి పాండురంగారెడ్డి, దేవాలయ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ, మాణిక్యరంగనాథస్వామి ఆలయ కమిటీచైర్మన్ మాకం శ్రీకాంత్, జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, సివి రంగారెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, పురుషోత్తంయాదవ్, కౌన్సిలర్లు వరదరాజులు, రమణ, వాల్మీకిశివ, గుత్తి కోట సంరక్షణ సమితి చైర్మన్ విజయభాస్కర్, రమేష్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, వైకాపా నేతలు పాల్గొన్నారు.

దేవాలయానికి మైకుసెట్ వితరణ

ధర్మవరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఆలయానికి మైకు సెట్టు వితరణ చేస్తున్న దృశ్యం

దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు వారు ఆలయాల నిర్వహణ కోసం మైకుసెట్‌లు, పంచలోహ విగ్రహాలు, రాతి విగ్రహాలు, ఊరేగింపు గొడుగులు ఇలా దైవ కార్యక్రమాలకు ఉపయోగించే సామాగ్రి సబ్సిడీ ధరతో అందచేస్తారు. అంతే కాకుండా ధార్మిక ఉపన్యాసాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వుంటారు. ఇందులో భాగంగానే ధర్మవరం పట్టణంలోని యాదవవీధి చెరువు కట్ట సమీపంలో వున్న శ్రీకోటగడ్డ పెద్దమ్మతల్లి దేవస్థానంలో ఉదయం, సాయంత్రం వేళ్లల్లో సుప్రభాత సేవలు, ఉపన్యాసాలు, భజనలు నిర్వహించుకోవడానికి మైకుసెట్ అవసరం వుండడంతో పట్టణానికి చెందిన ధర్మాచార్యులు నక్కల వెంకటేష్ సూచన మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు వారికి అర్జీ పెట్టడం జరిగిందని దీంతో తిరుమల తిరుపతి దేవస్థానం వారు స్పందించి ఆలయ కమిటీ సభ్యులను పిలిపించి మైకుసెట్‌ను అందచేయడం జరిగిందని, ఈ సందర ్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో టిటిడి బోర్డు వారు అందచేసిన సామాగ్రికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతర ం ప్రారంభించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు పి.రాంప్రసాద్, కృష్ణవేణి, కె.చంద్రమోహన్, సూర్యకళ దేవప్రసాద్, ఆదినారాయణ, లక్ష్మణ్, జయమ్మ, తదితరులు పేర్కొన్నారు.

వైభవంగా శనీశ్వర స్వామి బ్రహ్మోతమ్సవాలు

ఉత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

పావగడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

దక్షిణ రాష్ట్రాల్లోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన పావడలోని శనేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను యసయస్‌కె సంఘం ఆధ్వర్యంలో శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. శనివారం ఉదయం నుంచి స్వామిరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు స్వామివారి రథాన్ని పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు రథంపైకి అరటి పండ్లను వేసి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు వేలాది మంది స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

దుర్గమ్మదేవి దేవస్థాన అభివృద్ధికి విరాళం

విరాళం అందజేస్తున్న దృశ్యం

పావగడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

పావగడ నియోజకవర్గంలోని నాగల మడక హోబిళి నాగేణ హల్లి తండాలోని దుర్గమ్మదేవి దేవస్థానం అభివృద్ధికి ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ సమక్షంలో సమాజ సేవకుడు ఎ గువపల్లి నాని లక్ష రూపాయలు విరాళాన్ని ఆ గ్రామస్తులకు అందజేశారు. దీంతో ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రేషనలైజేషన్ పద్ధతి సరికాదు

- ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ప్రభుత్వం చేపట్టినరేషనలైజేషన్ పద్ధతిలో బదిలీలను ఆపాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి బదిలీలనుచేపడితే పూర్తిసమయాన్ని వెచ్చించి ఉద్యోగులు పనిలో నిమగ్నమౌతారని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా ఉద్యోగుల పిల్లల పరీక్షలను దృష్టిలో ఉంచుకొని బదిలీలు వాయిదా వేయాలని, రెండు నేషనల్ ఇంక్రిమెంట్‌లకు ఆదేశించాలని, పేస్కేల్‌ను రికార్డు అసిస్టెంట్ స్థాయినుండి సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్‌కు మార్చాలని, జాయినింగ్ డేట్ నుండి రెగ్యులర్‌చేస్తూ అరియర్స్ చెల్లించాలని, ఇంచార్జ్‌లు నియామకం చేసిన ఉద్యోగులకు ఎఫ్‌ఎసి అలవెన్స్ విడుదల చేయాలని, ప్రతి సచివాలయ ఉద్యోగికి సవ్యమైనప్రమోషన్ ఛానల్ కల్పించాలని, వారి శాఖలలో 70:30 దామాషాలో పదోన్నతులు కల్పించాలని, సచివాలయ ఉద్యోగులను మిగిలిన ఉద్యోగుల నుండి వేరు చేస్తున్న కక్ష సాధింపులకు ఒక అస్త్రంగా ఉన్న యూనిఫాంను తొలగించాలని, శానిటేషన్ కార్యదర్శులకు సచివాలయ సమయపాలన కల్పించాలని, జాయినింగ్ డేట్ నుండి ఇఎల్‌హెచ్‌పిఎల్‌లు కల్పించేందుకు మరణించిన సచివాలయ ఉద్యోగుల దహన ఖర్చుల చెల్లింపునకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయ ఉద్యోగుల సమస్యలపై సానుకూల దృష్టితో పరిష్కరించాలని కోరారు.

ఐదేళ్ళ క్రితం పార్టీని వీడిన వ్యక్తి బిజెపి నాయకుడా !!

- జిమ్మిక్కులు వద్దు కేతిరెడ్డీ - బిజెపి నాయకుల విమర్శ

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఐదేళ్ళ క్రితమే పార్టీని వీడిన పెద్దకోట్ల చంద్రమోహన్‌రెడ్డి ఇప్పుడు బిజెపి నాయకు డుగా పేర్కొనడం అసంబద్ధమని బిజెపి నాయకులు తప్పుపట్టారు. తాడిమర్రి మండలం పెద్దకోట్లకు చెందిన బిజెపి నాయకుడు పెద్దకోట్ల చంద్రమోహన్‌రెడ్డి అనుచరులతో వైసిపిలో చేరినట్లు వచ్చిన వార్తలకు స్పందించిన జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్, గొట్లూరు చంద్రలు శనివారం ఖండించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందే బిజెపికి రాజీనామా చేసిన చంద్రమోహన్‌రెడ్డి ఇప్పటివరకూ ఏనాడూ తమ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనలేదని వారు గుర్తుచేశారు. వైసిపిలో చేరినవారికి బిజెపికి ఎలాంటి సంబంధంలేదని వారు తెలిపారు. అలాంటి వ్యక్తిని బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా వైసిపి నాయకులు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. తమ పార్టీకి చెందని వారు ఏ పార్టీలో చేరితే తమకేమిటని వారు ప్రశ్నించారు. ఇతర పార్టీలో చేరేటప్పుడు చంద్రమోహన్‌రెడ్డి బిజెపి పేరును వాడుకోవడం సిగ్గుచేటన్నారు. కన్నాలక్ష్మినారాయణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నప్పుడు చంద్రమోహన్‌రెడ్డి సాధారణ కార్యకర్తగా పార్టీలో చేరారన్నారు. అనంతరం కన్నా లక్ష్మినారాయణ బిజెపిని వీడిన సమయంలో చంద్రమోహన్‌రెడ్డి కూడా పార్టీకి కనుమరుగయ్యారని వారు గుర్తుచేశారు. 2019లో బిజెపి టిక్కెట్టు ఆశించిన చంద్రమోహన్‌రెడ్డికి టిక్కెట్టు లభించకపోవడంతో పార్టీకి రాజీనామా చేశారని వారు తెలిపారు. 2019 ఎన్నికల్లో కూడా వైసికే ప్రచారం చేసినట్లు వారు తెలిపారు. ఇదంతా కేతిరెడ్డి ఎన్నికల పన్నాగమేనని వారు విమర్శించారు. ఇష్టం లేకపోయినా పలువురిని భయాందోళనకు గురిచేసి సామాన్యులను కూడా కేతిరెడ్డి వైసిపి కండువాలు కప్పుతున్నారన్నారు. సమావేశంలో నాయకులు డిష్ రాజు, నారాయణస్వామి యాదవ్, గుండా పుల్లయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

టిబి ముక్త్ పంచాయత్ కార్యక్రమం

టిబిముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పుట్టపర్తి మండల పరిధిలోని పైపల్లి పంచాయతీనందు టిబి ముక్త్ పంచాయత్‌కార్యక్రమం సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ మంజువాణి, డాక్టర్ సిల్వియసల్మాన్,జిల్లా క్షయవ్యాధి నిర్మూలన అధికారి డాక్టర్ తిప్పయ్య, టిపిఎం కో ఆర్డినేటర్ నాగమణిల ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా క్షయవ్యాధిని 2025 సంవత్సరంలోగా నిర్మూలించాలని, ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ వ్యాధిలక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు ఉన్నా, గళ్ళలో రక్తం పడుతున్నా, ఛాతిలో నొప్పిరావడం, రెండు వారాలకు మించిజ్వరం ఉండడం మొదలగు లక్షణాలు ఉన్న వారు దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తగు పరీక్షలు చేయించుకొని ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని తెలిపారు. ప్రస్తుతం క్షయ కేసులు ఉన్న వారు మందులు వేసుకుంటున్నారా? లేదా ప్రతి నెల వారికి అందాల్సిన పౌష్టికాహారం అందుతున్నదా? లేదా? మొదలగు వాటిని విచారించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోసిహెచ్‌ఓ నగేష్, సూపర్‌వైజర్లు వెంకట రమణ, చంద్రకళ, ఎరికలప్ప, ఆబిద్ బాషా, టిబిహెచ్‌బి రాజేశ్వరీ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పి సత్యమ్మ,లక్ష్మిదేవి, లక్ష్మినారాయణమ్మ, ఆరోగ్య కార్యకర్త నాగజ్యోతి, ఆశా కార్యకర్తలు చెన్న క్రిష్ణమ్మ, లక్ష్మిదేవి పాల్గొన్నారు.

వైభవోపేతంగా చెన్నకేశవ స్వామి తడక మహోత్సవం

- ప్రత్యేక దర్శనం చేసుకున్న రాజకీయ ప్రముఖులు

తడక మహోత్సవం సందర్భంగా స్వామివారికి నూతన తడకను అల్లుతున్న దృశ్యం

బుక్కపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని చంద్రాయుని పల్లిలో వెలసిన చెన్నకేశవ స్వామి తడక మహోత్సవం శనివారం వైభవోపేతంగా సాగింది. బోయ కులానికి చెందిన చిల్లా వంశీయులు పూజారులుగా ఈ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. పూజారి మాలప్ప ఆధ్వర్యంలో ఈ తడక మహోత్సవం అట్టహాసంగా సాగింది. ప్రతి యేటా నూతన తడకను అల్లి స్వామివారికి తంగెం, చిల్లా వంశీయుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడంజరుగుతుంది. భక్తుల కొంగు బంగారంగా స్వామివారిని ఈ ప్రాంత ప్రజలే కాక కర్ణాటక, తమిళ నాడు నుండి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కుబడుగు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సిపి ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, తెదేపా పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బుక్కపట్నం జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, ఎంపిపి శ్రీధర్ రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, ఆయా పార్టీలనాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

వీధి నాటకం

03ATP24_03ATP24.qxd 25-02-2024 AM 12:10 Page 1

ఫలితాలు వచ్చిన తర్వాత మళ్లీ వస్తా

- ఉత్తీర్ణత శాతం తగ్గితే చర్యలకు సిద్ధంగా ఉండండి - గత ఎడాది ఫలితాలపై తీవ్ర అసంతృప్తి - మోడల్‌స్కూల్స్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి - ప్రిన్సిపాల్స్‌కు మోడల్‌స్కూల్స్ జేడీ ఎం.వి.కృష్ణారెడ్డి ఆదేశం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మార్చిలో జరిగే ఇంటర్మీడియట్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు పాస్ అయినా, ఫెయిల్ అయినా మీరే బాధ్యత వహించాలని మోడల్ స్కూల్స్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ ఎం.వి.కృష్ణారెడ్డి ప్రిన్సిపాల్స్, టీచర్లను హెచ్చరించారు. శనివారం నగర శివారులోని ఆర్డీటీ ఇన్‌క్లూడ్ ఎడ్యుకేషన్ స్కూల్‌లోని సమావేశ మందిరంలో అనంతపురం, శ్రీ సత్యసా యి, కర్నూల్, నంద్యాల జిల్లాల్లోని మోడల్‌స్కూల్స్ ప్రిన్సిపాల్స్, సబ్జెక్టు టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మోడల్‌స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం.వి.కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ.. .రాష్ట్రంలోని ఏపి మోడల్‌స్కూల్స్‌లో చదువుతున్నది పేద, మధ్య తరగతి విద్యార్థులేనన్నారు. ఇలాంటి విద్యార్థులు టెన్త్, ఇంటర్ పరీక్షల్లో పాస్ అయ్యే లా వారిలో నిరంతరం చైతన్యం తీసుకు రావాలన్నారు. పేద విద్యార్థులను పాస్ చేయించకపోతే మీకు మీరే ప్రశ్నించుకోవాలన్నారు. నా సబ్జెట్‌లో ప్రతి విద్యార్థి పాస్ కావాలనే తపన ప్రతి టీచర్‌లో ఉండాలన్నారు. మంచి పరిజ్ఞానం ఉన్న విద్యార్థులను పాస్ చేయించకపోతే ఎలా అని ప్రశ్నించారు. మీరంతా శక్తివంచన లేకుండా పనిచేస్తే ఉత్తీర్ణత శాతం పెరుగు తుందన్నారు. మీరంతా జాబ్‌చార్ట్‌నప్రకారంగానేపని చేయాలన్నారు. ప్రతి టీచర్ లెసన్‌ప్లాన్ రాయాలని, విద్యార్థులకు అర్థం అయ్యేలా పాఠాలు చెప్పాలన్నారు. విద్యార్థులను పాస్ చేయించడానికి రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలన్నారు. ప్రతి రోజు విద్యార్థులను పలకరించాలని, చదువులో వెనుక బడిన విద్యార్థులపై దృష్టి పెట్టాలన్నారు. హాస్టల్స్‌లోని విద్యార్థులపై మరింత దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు ప్రిన్సి పాల్స్, టీచర్లు నైట్ డ్యూటీలు చేయాలన్నారు. ఎంత మంది పాస్ అయినా, ఫెయిల్ అయినా మీదే బాధ్య తన్నారు. వి ద్యార్థుల భవిష్యత్తు మీపైనే ఆ ధార పడి ఉందన్నారు. మనం చేసే పనిలో ఆత్మసం తృప్తి ఉండాలన్నారు. ఒక విద్యార్థి ఒక సబ్జెక్టులో ఫెయిల్ అయితే ఆ సబ్జెక్టు టీచర్, ప్రిన్సిపాల్‌దే బాధ్యతన్నారు. చదువు, తెలివి ఎవరి సొత్తు కాదన్నారు. జీవితంలో ముందు కెళ్ళడానికి పదో తరగతి మొదటి మెట్టని, ఒకవేళ ఫెయిల్ అయితే ఆ విద్యార్థి జీవితం నాశనం అవుతోందన్నారు. ప్రిన్సిపాల్, టీచర్ ఉద్యోగం చాలా గౌరమైనదని, అలాంటి వృత్తికి, తీసుకుంటున్న జీతానికి వంద శాతం న్యాయం చేయా లన్నారు. ప్రతి రోజు ప్రాక్టీస్ చేయించి పరీక్షలకు పంపాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ప్రిన్సిపాల్స్ జాగ్రత్తగా ఉండాలని, నిత్యం సబ్జెక్టు టీచర్లతో సమావేశం నిర్వహిం చాలన్నారు. సబ్జెక్టు టీచర్ లేకుండా ప్రిన్సిపాలే ఆ సబెక్టు చెప్పాలన్నారు. ప్రిన్సిపాల్ బాగుంటేనే ఆ స్కూల్ కూడా అన్ని విధాలుగా బాగుంటుందన్నారు. పరీక్షల సమయంలో మీ మార్క్ ఏమిటో చూపించాలన్నారు. మోడల్‌స్కూల్స్‌లో ఆరో తరగతి ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నామని, వంద శాతం అడ్మిషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం నాలుగు జిల్లాలోని మోడల్ స్కూల్స్‌లో గత ఎడాది టెన్త్, ఇంటర్ ఫలితాలపై సమీక్షించారు. చాలా స్కూల్స్‌లో ఫలితాలు, అడ్మిషన్లు తగ్గడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే నెల మార్చిలో జరిగే ఇంటర్, టెన్త్ పరీక్షల ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. ఫలితా లు తగ్గితే ఇక్కడే సమావేశం నిర్వహించి బాధ్యతలపై చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో బి.వరలక్ష్మి, సిబిఎస్ఈ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీలత, స్టేట్ ఏఎంవో ధర్మకుమార్, ఏఏఎంవో శరత్‌కు మార్, శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ మోడల్‌స్కూల్ ఏడి రామకృష్ణ, అనంతపురం జిల్లా మోడల్‌స్కూల్ ఏడి నాగరాజు, పర్యవేక్షకులు సరళ కుమారి, శ్రీనాథ్, ఆదినారాయణ, డీసీఈబీ సెక్రెటరీ పురుషోత్తం బాబు, ఏఎస్‌వో ఓబుళరెడ్డి, ఏపీవోలు నాగరాజు, మారుతి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేడీ ఎం.వి.కృష్ణారెడ్డి

అభివృద్ధి సంక్షేమమే వైసీపీ నినాదం

- ఇంటింటికీ వైసీపీకి ప్రజా స్పందన అనూహ్యం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

రకానాఉన్న ఎ న్నికల్లో 56 నెలల వైసీపీ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం మా నినాదంగా ప్రజల వద్దకు వెళ్తున్నామని, అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా శనివారం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ కాలనీలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 56 నెలలో జరిగిన అభివృద్ధిని వివరించే బ్రౌచర్లను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతంగా అమలు చేసి ప్రజా మన్ననలను చూరగొంటున్నారన్నార. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో 1045 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఇంటింటికీ వైకాపా కార్యక్రమంలో ప్రజల వద్దకు వెళ్తుంటే అనూహ్య స్పందన లభిస్తోందని రానున్న ఎన్నికల్లో వైసీపీకే ఓటు వేస్తామని స్వచ్ఛం దంగా ప్రజలే చెబుతున్నారన్నారు. ప్రతి పక్ష పార్టీలు ఓటమి భయ ంతో అన్ని పార్టీలు ఒక్కట వుతున్నాయని, ఎందరు జత కలిసినా రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో సర్పంచు ఆశాభి, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహ్తియ, కొగట ం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి, రూరల్ కన్వీనర్ హుస్సేన్‌తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రౌచర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడికి యాజమాన్యమే బాధ్యత వహించాలి

- బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన దీక్షలో కెవి.రమణ పిలుపు

అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలో ఇటీవల ఫోటోగ్రాఫర్-బెస్త కృష్ణ పని చేసే పత్రిక యాజమాన్యం కూడా బాధ్యత వహాజంచాలని, ఈ దాడి నేపథ్యంలో జర్నలిస్ట్ సమాజము కూడా కనువిప్పు కావాలని బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ కెవి.రమణ అభిప్రాయ పడ్డారు. ఫోటో గ్రాఫర్ బెస్త కృష్ణపై దాడి నేపథ్యంలో అనంతపురం జిల్లా బెస్త సంఘం ఆధ్వర్యంలో శనివారం అనంతపురంలో నిరసన కార్యక్రమం జరిగింది. బెస్త సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెవి.రమణ మాట్లాడుతూ.. నిజాన్ని నిష్పక్ష పాతంగా రాసేది, చూపించేది నిజమైన జర్నలిజం అదే (ఫోర్త్ ఎస్టేట్). ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిజం యాజమాన్యం చేతిలో బందీ అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. విలేకరి చేతిలో కలం లేదు. ఉన్నా అది అలంకార ప్రాయము. ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన జర్నలిజం ఏనాడో కూలిపోయింది అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడికి ఎవరు బాధ్యులు..? తమ ప్రోగ్రాములకు పచ్చ మీడియా రాకూడదని వైసీపీ నిర్ణయం చేసింది అని చెప్పారు. తెలుగు దేశం పార్టీని గెలిపించే బాధ్యతను తలకెత్తు కున్న పచ్చ మీడియా వారు వైసీపీ ప్రోగ్రా ములలో ఖాళీ కుర్చీలను ఫోటోలు తీసి పంపితే ప్రత్యేక అలవెన్సులు ఇస్తామని ప్రకటిస్తున్నారని ఆయన ఆరోపి ంచారు. వైసిపి రాప్తాడులో నిర్వహించిన సిద్ధం బహి రంగ సభకు అనుమతి లేకు న్నా శత్రు శిబిరంలోకి ఫోటో గ్రాఫర్ కృష్ణను పంపించి ఆ పత్రికాయాజ మాన్యంపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అమా యకుడైన ఫోటో గ్రాఫర్ బెస్త కృష్ణ కుటుంబాన్ని మొత్తం ఆదుకునేందకు కృష్ణ పని చేసే పత్రిక యాజమాన్యం కోటి రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలి అని బిసి కార్పోరేషన్ డైరెక్టర్ కెవి.రమణ డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న బెస్త సేవా సంఘం నేతలు

సజావుగా సాగిన వార్డు సభ్యుల సర్వసభ్య సమావేశం

అనంతపురం రూరల్,ఫిబ్రవరి24ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ అధ్యక్షతన శనివారం పంచాయితీ కార్య దర్శి హిదయతుల్లా నిర్వహించిన గ్రామ వార్డు సభ్యుల సర్వసభ్య సమావేశానికి వార్డు సభ్యులు హజరూకావడంతో సమావేశం సాజావుగా సాగింది.ఈ సందర్భంగా పంచాయితీలో ఏమైనా సమస్యలు ఉంటే తెల పాలని సర్పంచ్,కార్యదర్శి అడగగా పలువురు సభ్యులు వారి సమస్యలు తెలియజేయడంతో వాటీ పరిష్కరానికి తప్పకుండా కృషిచేస్తామని సర్పంచ్, కార్యదర్శి సభ్యులకు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్,పంచాయితీ కార్యదర్శి అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీ అభివృ ద్ధికి ప్రతి ఒక్కవార్డు సభ్యులు భాగస్వాములై కలిసి రావాలని వార్డులలో ఏమి సమస్యలు ఉన్నాయో సభ్యులను అడిగి తెలుసుకుని వాటీ పరిష్కరానికి తీరుమానం చేశారు. అనంత సర్పంచ్,కార్యదర్శి మాట్లాడుతూ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సహాయ సహకారాలతో పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందన్నారు. అదే విధంగా వార్డు సభ్యులు మీ వార్డులలో ఏమైన సమస్యలు ఉన్న వాటీని మా దృష్టికి తీసుకవస్తే వాటీని ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోయి వాటి పరిష్కరానికి కృషి చేస్తాన్నారు. పంచాయితీని మరింత అభివృద్ధి బాటలో నడిపించడం కోసం ప్రతి ఒక్క వార్డు సభ్యులు భాగస్వా ములై కలిసి నడవాలన్నారు.అనంతరం వార్డు సభ్యులు వారి వార్డులలో ప్రజల నుంచి ఎదుర్కోంటున్న ఇబ్బందులను సర్పంచ్,కార్యదర్శి దృష్టికి తీసుకపోవడంతో వార్డులలో ఉన్న సమస్యలు పరిష్క రానికి కృషి చేసి ప్రజల నుంచి మీకు ఎటువంటి ఇబ్బందులు తలెతకుండా చూస్తామన్నారు.

గ్రామ వార్డు సభ్యుల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

జెఎన్‌టియుఏలో ముగిసిన న్యాక్ పీర్ కమిటీ పర్యటన

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏలో మూడు రోజులపాటు వివిధ విభాగాలను పరిశీలించేందుకై విచ్చేసిన న్యాక్ పీర్ కమిటీ పర్యటన శనివారం ముగిసింది. న్యాక్ పీర్ కమిటీ పర్యటనలో భాగంగా తొలిరోజు ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి రిజిస్ట్రార్ శ్రీనివాసరావుతో కలిసి సమావేశమయ్యారు. 3 బృందాలుగా విడిపోయిన కమిటీ సభ్యులు అన్ని విభాగాలను పరిశీలించారు. రెండోరోజు యూనివర్సిటీలోని అన్ని విభాగాలలోని డైరెక్టర్లను కలిసి ఆయా విభాగాల కమిటీలను పరిశీలించారు. శనివారం డైరెక్టర్లు, బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాక్ పీర్ కమిటీ జెఎన్‌టియుఏ పనితిరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విసి శ్రీనివాసరావు, యూనివర్సిటీ వివరాలను ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో న్యాక్ బృందంతోపాటు రిజిస్ట్రార్ శశిధర్, రెక్టార్ విజయ్‌కుమార్, పలు విభాగాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్‌లు తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు ఉన్నతాధికారులతో సమావేశమైన న్యాక్ బృందం

ప్రజలతో మమేకమవుతూ జనంలోకి జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

- టీ స్టాల్ వద్ద స్థానిక ప్రజలతో మాటామంతి

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ప్రజలతో మమేకమవుతూ జనంలోకి జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ సిటి వరుణ్ విస్తృతంగా వెళుతున్నారు. అనంతపురంలోని 5వరోడ్డులోని టీస్టాల్ ఆయన శనివారం స్థానిక ప్రజలతో మాటామంతి నిర్వహించారు. డివిజన్‌లో నెలకొన్న సమస్య లను స్థానిక ప్రజలతో చర్చించారు. వాటి పరిష్కారానికి తీసుకోవా ల్సిన చర్యల గురించి మాట్లాడారు. జనసేన, టిడిపి పార్టీలను ఆదరించి గెలిపిస్తే ప్రజా ప్రభుత్వంలో అనంత నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని వరుణ్ పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలను ఓటు ద్వారా తిప్పి కొట్టి జనసేన, టిడిపి ప్రజా ప్రభుత్వ స్థాపనకు సహకరించాలన్నారు. అనంతరం 5వరోడ్డులో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, మైనార్టీ నాయకులు నజీర్, జిల్లా ఉపా ధ్యక్షులు అంకె ఈశ్వంయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సిద్ధు, అవుకు విజయ కుమార్, నగర ప్రధాన కార్య దర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, ద రాజ్‌బాష, నగర కార్యద ర్శులు లాల్‌స్వామి, కుమ్మరి మురళి, అంజి సంపత్, వెంకటరమణ, ఆకుల అశోక్, నాయకులు ఎంసి బాలన్న, రహీం బాష, డాలర్ మధు, లక్ష్మన్న, భూపతి, రమణ, చాంద్ బాష, ముత్యాలరెడ్డి, బళ్లారి అనిల్, వంశీ, వినయ్, హరి, పవన్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

టీ స్టాల్ వద్ద టిసి వరుణ్, తదితరులు

భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు

(మొదటి పేజీ తరువాయి) మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి మద్దతు దారులు, అనుచరులు పెద్ద ఎత్తున పెనుకొండలో సమావేశమై పెనుకొండ టిడిపి కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. ప్లెక్సీలు చించివేయడంతోపాటు, పార్టీ జెండాలు, ప్లెక్సీలను నిప్పు పెట్టి కాల్చి వేశారు. జైజై బికె, డౌన్‌డౌన్ చంద్రబాబు అంటూ నిరసన వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఎంతో శ్రమిస్తే.. బికె.పార్థసారథికి టికెట్టు ఇవ్వలేదంటూ అక్కడ టిడిపి కార్యకర్తలు పార్టీ అధిష్టాన వర్గాన్ని ప్రశ్నించారు. మడకశిర నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గాల మధ్య గ్రూపు రాజకీయాలు ఉన్నాయి. టిడిపి టికెట్టు గుండుమల తిప్పేస్వామి ప్రతిపాదించిన వారికి కాకుండా మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు ఎంఇ.సునీల్‌కుమార్‌కు పార్టీ అధిష్టాన వర్గం కేటాయించడంతో గుండుమల తిప్పేస్వామి మద్దతు దారులు ఆగ్రహావేశాలకు గురయ్యారు. మడకశిరలో సైతం ప్లెక్సీలు చించివేసి, పలువురు టిడిపి అనుబంధ సంఘాల నాయకులు రాధకృష్ణ, భక్తర, గోవిందప్ప, తదితరులు ఆయా సంఘాలకు రాజీనామాలు చేశారు. గుండుమల తిప్పేస్వామి వర్గీయులు ప్రత్యేకంగా మడకశిరలో సమావేశమై తమ నేత ప్రతిపాదించిన వారికి టిడిపి టికెట్టు ఇవ్వలేదని, పార్టీ బలోపేతం కోసం గుండుమల తిప్పేస్వామి ఎంత కృషిచేస్తున్నాడో పార్టీ అధిష్టానానికి తెలియదా అని ప్రశ్నించారు. మడకశిర నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిని బరిలోకి దింపి గెలుపించుకుని టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకి కానుకగా ఇస్తామని తిప్పేస్వామి మద్దతు దారులు ఆగ్రహావేశాలతో ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. ఇదే విధంగా కళ్యాణదుర్గం టిడిపి టికెట్‌ను ప్రముఖ వ్యాపార వేత్త అమిలినేని సురేంద్రబాబుకు కేటాయించడంతో మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కార్యాలయం వద్ద టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్లెక్సీలను, వారి వాహనాలకు ఉన్న స్టిక్కర్లను చించివేసి నిరసన వ్యక్తం చేసినట్లు జిల్లా కేంద్రానికి సమాచారం ఉంది. ఈ విధంగా శింగనమల, మడకశిర, పెనుకొండ, కళ్యాణదుర్గం అసంతృప్తులు బయటపడ్డాయి.

ఆనందోత్సవాలు :

రాయదుర్గం స్థానానికి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, ఉరవకొండ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, తాడిపత్రి స్థానానికి జెసి అస్మిత్‌రెడ్డి, శింగనమల స్థానాకి బండారు శ్రావణిశ్రీ, కళ్యాణదుర్గం స్థానానికి అమిలినేని సురేంద్రబాబు, రాప్తాడు స్థానానికి మాజీ మంత్రి పరిటాల సునీత, మడకశిర స్థానానికి డాక్టర్ సునీల్‌కుమార్, హిందూపురం స్థానానికి నందమూరి బాలకృష్ణ, పెనుకొండ స్థానానికి సవిత పేరును టిడిపి అభ్యర్థులుగా రాబోయే ఎన్నికల్లో బరిలో దిగేందుకు టిడిపి అధిష్టాన వర్గం ప్రకటించడంతో వారి మద్దతు దారుల్లో ఆనందోత్సవాలు వ్యక్తం అవుతున్నాయి. పలు చోట్ల బాణా సంచాలు పేల్చడం, స్వీట్లు పంచుకోవడం, వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. తమ నేతకు టికెట్లు రావడంతో వారి ఆనందానికి అవదుల్లేవు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి ఏ అసెంబ్లీ స్థానానికి ఎవరిని ఎంపిక చేసిందని, వార్త దినపత్రిక ప్రత్యేక కథనం ముందు రోజే ఇచ్చి ంది. వార్త కథనం ఏం చెప్పిందో అదే నిజమైంది. వార్త కథనం ఎక్కడ చూసినా టిడిపి వర్గాల్లో చర్చనీయాంశమైంది.

ఆ ఐదు స్థానాలు పెండింగ్ :

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం అర్బన్, ధర్మవరం, కదిరి, గుంతకల్లు, పుట్టపర్తి శాసనసభ స్థానాలు టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరుపున ఎవరికీ కేటాయించకుండా ప్రస్తుతం పెండింగ్‌లో పెట్టాయి. వీటలో కొన్ని స్థానాలు బిజెపి, జనసేనలు అడుగుతుండటం, బిజెపితో పొత్తులు ఇంకా కొలిక్కి రాకపోవడం తదితర కారణాల వల్ల ఈ స్థానాలను పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తోంది. టిడిపి తరుపున ఆ ఐదు స్థానాకలు తమ వారికైతే బాగుంటుందని అభ్యర్థులను ఎంపిక చేసుకుని పెట్టుకున్నటికీ పొత్తుల్లో భాగంగా ఎలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందో నన్న కారణంతో టిడిపి అధిష్టాన వర్గం వాటిని పె ండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తోంది.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

.ప్రయాణికులు, వినియోగదారుల అవగాహన, ఫిరార్యదుల నిమిత్తం శని వారం అనంతపురం పట్టణంలో ఆర్‌టిసి బస్టాండ్‌లోని షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ముగించిన ఎఆర్‌పి కంటే అధిక ధరలకు తినుబండారాలు, బిస్కెట్ పాకె ట్లు, కూల్ డ్రింక్, ఐస్క్రీమ్‌లు మొదలగు వస్తువులు అమ్ముతున్నందుకు 6 కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే ప్రయాణికులు మోసపో కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాపారస్తుల అవగాహన నిమిత్తం పాటిం చవలసిన లీగల్ మెట్రాలజీ చట్టం యొక్క నియమ నిబంధనల గురించి వివరించారు. తనిఖీ లో లీగల్ మెట్రా లజీ అసిస్టెంట్ కంట్రోలర్ (అనం పురం) పి.సుధాకర్, ఇన్స్పెక్టర్ లీగల్ మెట్రాలజీ (అనంతపురం) ఎం. మహ్మద్ గౌస్ సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారులు

సత్వర ఫలితాలను ఇస్తున్న రోబోటిక్ మోకాలు శస్త్ర చికిత్స

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మోకాటి చిప్పలు అరిగిపోయి తీ వ్రమైన మోకాలు నొప్పులు అనుభవిస్తున్న రోగులకు రోబోటిక్ సర్జరీ ద్వారా చేసే మోకాలి శస్త్ర చికిత్స ఫలితాలను ఇస్తోందని బెంగుళూరుకు చెందిన ఫోరీస్ ఆసుపత్రి వైద్యులు నవీన్ గౌడ్ తెలిపారు. అనంతపురం నగరానికి చెందిన ముగ్గురు మోకాలి నొప్పులు ఎదుర్కొంటున్న వారికి విజయవంతంగా రోబోటిక్ సర్జరీ ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేశామన్నారు. నొప్పి నివారణ పొంది సాధారమైన నడక జీవనం సాగిస్తున్నారన్నారు. అనంతపురం నగరంలో ప్రతి నాల్గవ శుక్రవారం ఆసుపత్రి తరుపున వైద్య శిబిరం నడుపుతున్నామని మోకాలి నొప్పులపై వున్న అపోహలను శిబిరంలో తొలగించుకోవచ్చని ఆయన తెలిపారు.

మోకాలి శస్త్ర చికిత్స చేయించుకున్న రోగులతో ఆసుపత్రి వైద్యులు నవీన్

బండారు శ్రావణిశ్రీకి టికెట్ రావడంతో సంబరాలు జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు

సంబరాలు జరుపుకుంటున్న టిడిపి శ్రేణులు

శింగనమల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

టిడిపి అధినేత నారా చంద్ర బాబునాయుడు శింగనమల టిడి పి అభ్యర్థిగా బండారు శ్రావణి శ్రీని ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి వెంక టేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకట నారాయణ, బోయ సత్య నారాయణ, కురాకు రాముడు, బెస్త చిన్న ఆంజి నేయులు, అక్బర్, కాయల మహేష్ యాదవ్, కాయల బాలకృష్ణ, బోయ నాగరాజు, మిట్టా పవన్, మట్లగొంది సురేంద్ర, ఓబులపతి, బెస్త శంకర్, వీరాంజి నేయులు తది తరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం గ్రూప్-2 పరీక్షకు సన్నాహక ఏర్పాట్లు, రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్, అసైన్డ్ భూములు, హౌసింగ్ సైట్స్ నమోదు, హౌసింగ్-గృహ నిర్మాణం, ఉపాధి హామి పనుల్లో భాగంగా కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగు నీరు, ప్రాధాన్యత భవనాలు, ఆరోగ్య ం, వైద్యం, కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం .గౌతమి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామి పథకం కింద పుష్కలంగా పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్షేత్రస్థాయిలో వంద రోజుల పాటు లక్ష్యానికి అనుగుణంగా కుటుంబాలకు పనులు కల్పించడంపై దృష్టి సారించామని తెలిపారు. మార్చి 31వతేదీ నాటికి వంద రోజులు పూర్తి చేసిన కుటుంబాల సంఖ్య మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసు కుంటామన్నారు. మరింత ఎక్కువ మంది కుటుంబాలకు ఉపాధి పనులు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో ఉరవకొండ, వజ్రకరూరు, కనేకల్లు, బెలుగుప్ప, తదితర మండలాల పరిధిలో తక్కువ మంది కూలీలకు పనులు కల్పించడం జరిగిందని, ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించేలా అవసరమైన చర్యలు చేపడతామన్నారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కు

అను'మతిలేని విద్య'పై నివేదిక..! - కొమ్ము కాస్తూ..తప్పుదాచే యత్నం..!

వార్త ప్రభావం

తాడిపత్రి, ఫిబ్రవరి 24 ,ప్రభాతవార్తః యాడికి మండలం గుడిపాడు సమీపంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న 'సాగర్ విద్యామందిర్ స్కూల్'ను ఎట్టకేలకు విద్యాధికారులు శనివారం సందర్శించారు. వార్త దినపత్రికలో 'అను'మతిలేని విద్య'.. పర్యవేక్షణ మిథ్య' అనే శీర్షికన శనివారం వెలువడిన కథనానికి విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి అక్కడి పరిణామాలపై నివేదిక సమర్పించమని మండల స్థాయి విద్యాధికారులను ఆదేశించారు. దీంతో ఏళ్ల తరబడి సాగుతున్న ఈ తతంగంపై విద్యాధికారి కాశప్ప, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడు శివరామిరెడ్డి, సీఆర్పీలు ఓబులేసు, నరేంద్రబాబు తదితరులు విచారించి నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిసింది. సాగర్ విద్యామందిర్ స్కూల్‌కు చెందిన 1, 2, 3 తరగతులకు సంబంధించిన 11 మంది విద్యార్థుల పేర్లు మాత్రమే గుడిపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో నమోదైనట్లు గుర్తించామని, ఈ విద్యార్థులను ఇక నుంచి ఓ ప్రయివేటు వాహనంలో సాగర్ సిమెంట్స్ నుంచి గుడిపాడు ప్రభుత్వ పాఠశాలకు పంపుతామని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పారని నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. సీఎస్ఆర్ కింద సామాజిక బాధ్యతగా సాగర్ సిమెంట్స్ నిర్వహించే సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ.. .అందుచేతనే అనుమతిలేని పాఠశాలలోని విద్యార్థుల పేర్లను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నమోదు చేసినట్లు విద్యాధికారులు నివేదిక రూపొందించడం విడ్డూరం. గుడిపాడు గ్రామం తమ పరిశ్రమకు 3 కి.మీ. దూరం ఉండటం చేత, అక్కడికి పంపలేక ఇక్కడే తమ పిల్లలకు విద్యా బోధన చేస్తున్నట్లు తల్లి దండ్రులు పేర్కొన్నారని విద్యాధికారులు నివేదించడం గమనార్హం. ప్రతిభ చాటిన పదో తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సహకాలు అందించారని, గుడిపాడు, కుంద నకోట గ్రామాల నుంచి బస్సు సౌకర్యం కల్పించారనే తది తర అంశాలను ఉటంకిస్తూ సాగర్ సిమెంట్స్ సీఎస్ ఆర్ కింద చేసిన సేవా కార్యక్రమాలను ఏకరువు పెడుతూ ఉన్నతాధికారులకు నివేదిక పంపడం విశేషం. సాగర్ సిమెంట్స్ అందిస్తున్న సహాయ సహకారాలను దృష్టిలో ఉంచుకొని గుడిపాడు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇన్నేళ్లుగా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్లు విచార ణాధికారులు విచారణలో పేర్కొన్నట్లు తెలిసింది.

॥ మందిని అనుమతించిన గుడిపాడులోని ప్రభుత్వ పాఠశాల

20 ఏళ్లుగా మీలో ఒక్కడిలా మీకోసం బతుకుతున్నా

- అవకాశం ఇస్తే.. ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్డుతా - రాజకీయ అవసరాలకు వచ్చే వారిని నమ్మవద్దండి - 3వ రోజు ఎన్నికల ప్రచారంలో టిడిపి నేత కందికుంట

కదిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

20 ఏళ్లుగా మీలో ఒక్కడిలా మీ కోసం బతుకుతున్నానని, ఒక్కసారి అవకాశం ఇవ్వండి ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడతానని, టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం కదిరి రూరల్ మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి ఇండస్ట్రీయల్ కాలనీ నుంచి వైసీపీ పార్టీని వీడి 70 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కందికుంట కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల కోసం వారి అభ్యున్నతి కోసం పాటు పడుతున్నానని, అవకాశం కల్పిస్తే సమర్థవంతమైన నాయకత్వంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఇండస్ట్రీయల్ ఏరియా టిడిపి ప్రభుత్వ లో ఏర్పడిందని, మారుతున్న రాజకీయ పరిస్థితుల దృష్యా ఇండస్ట్రీయల్ ఏరియా నష్టాల్లో ఉందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పూర్వ వైభవం వస్తే అన్ని విధాలా తోడ్పాటు నందిస్తామన్నారు. 1994 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జొన్న సూర్యనారాయణ, సాధించిన మెజార్టీ కంటే 10 ఓట్ల ఎక్కువ మెజార్టీని సాధిస్తానని పేర్కొన్నారు. రాజకీయ అవసరాల కోసం కొత్త వ్యక్తులు వస్తుంటారని, వారి కల్లిబుల్లి మాటలు నమ్మవద్దని వారం రోజుల ముందు కుల మతాలను రెచ్చగొట్టడతారని, అలాంటి వారిని నమ్మవద్దన్నారు. మద్యం, డబ్బును ఆశచూపి ఎన్నికల్లో గెలవాలని, అలాంటి వారికి తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే, అన్నదాత, బిసి రక్షణ చట్టం, ఉచిత గ్యాస్, ఫ్రీ బస్సు, నిరుద్యోగులకు రూ.3వేల భృతి, ఆడబిడ్డలకు సహాయ నిధి 1500 తదితర పథకాలు తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలిపారు. రాజకీయాలలో నిబద్ధ తో నిజాయితీతో రాణిస్తున్నానని, ఈ ఎన్నికల్లో తనను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఏనాడూ కుటుంబం గురించి ఆలోచించలేదని నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించానని, వచ్చే ఎన్నికల్లో తన గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓటర్లను అభ్యర్థిస్తున్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

ఓటును అభ్యర్థిస్తున్న కందికుంట యశోధా దేవి

కందికుంటకు బ్రహ్మరథం పట్టిన పట్నం ప్రజలు : కదిరి రూరల్ మండలంలోని పట్నం బ్రాహ్మణులు శనివారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ 3వ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కందికుంట వెంకట ప్రసాద్ గ్రామంలోకి ప్రవేశించగానే టిడిపి నాయకులు, కార్యకర్తలు బాణా సంచాలు పేల్చుతూ పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పడుతూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశ పెట్టే పథకాలను, అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో నాయకులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దుర్గం తెదేపా అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు

సంబరాలు జరుపుకున్న కార్యకర్తలు - తెదేపా కార్యాలయంలో కాలవకు పలువురు పూలమాలలతో శుభాకాంక్షలు

రాయదుర్గం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టికెటు ఎప్పుడు నిర్ణయిస్తారో అని ఎదురుచూస్తున్న తెలుగు తమ్ముళ్లకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు శనివారం రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులను నియమించడం తో తెలుగు తమ్ముళ్లు ఆనందోత్సవంలో మునిగి తేలారు. శనివారం కాలవ శ్రీనివాసులుకు రాయదుర్గం తెలుగుదేశం అభ్యర్థిగా ఖరారు కావడంతో స్థానిక వినాయకసర్కిల్‌లోను వివిధ ప్రాంతాల్లో తెదేపా శ్రేణులు టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో ఉన్న తెదేపా శ్రేణులు కాలవ శ్రీనివాసులను కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనన్ను ఘనంగా సన్మానించారు.

తెదేపా కార్యాలయంలో కాలవ శ్రీనివాసులను సన్మానిస్తున్న పార్టీ శ్రేణులు

విలేఖర్లతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

టిడిపి-జనసేన ప్రభంజనం ఖాయం : అనంతరం కాలవ శ్రీనివాసులు విలేఖర్లతో మాట్లాడుతూ మాగ పౌర్ణమి తెలుగుదేశం చంద్రదు ప్రకటించిన జాబిత సమర్థులు, సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని గెలుపే ధ్యేయంగా చేసిన ఎంపిక అన్నారు. తెలుగుదేశం, జనసేన కూటమి అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవసరాన్ని అన్ని వర్గాలు ప్రజలు ఇప్పటికే గుర్తించారన్నారు. అందుకోసమే తెలుగుదేశం-జనసేన కార్యక్రమాలకు విపరీతమైన ప్రజా ధరణ లభిస్తోందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు అభిమానిస్తూ, ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని భలంగా ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఇంతటి సానుకూలమైన వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు కూడా చూసిందిలేదన్నారు. 1994లో వచ్చిన సునామీ మళ్లీ పునరావృతం కాబోతోందని, 165స్థానాల్లో తెలుగుదేశం-జనసేన కూటమి విజయదుందుబి రాష్ట్రంలో మోగించబోతోందన్నారు. జనసేన-తెలుగుదేశం ఉమ్మడి మ్యానిఫెస్టో ప్రకటించిన తర్వాత మరింత ఉధృతంగా ఆయా అంశాలు ప్రజల్లోకి వెళుతాయన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల పట్ల ప్రజలు నమ్మకంగా ఉన్నారని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగబోతున్నాయనే విషయాన్ని అందరూ ఆలోచిస్తున్నారన్నారు. కావున తెలుగుదేశం -జనసేన గెలుపు నల్లేరుపైన నడకలా సాగుతోందన్నారు. రాయదుర్గం నియోజక వర్గంలో 2014-19మధ్య కాలంలో దుర్గం ప్రజలు నా పనివిధానాన్ని చూశారని, నా నడవడికను గమనించారని, నేను ఏవిధంగా అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి అమలుచేశానో చూశారన్నారు. కాబట్టి మళ్లీ రాయదుర్గంలో 50 వేలకు తగ్గకుండా భారీ మెజార్టీతో గెలిపించడానికి అన్ని వర్గాల ప్రజలు సమాయత్తమై ఉన్నారన్నారు. రాయదుర్గం భవిష్యత్తు, ప్రజల బాగోగుల కోసం, అన్ని వర్గాల సంక్షేమం కోసం వెనుకబడిన ఈ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికోసం పనిచేస్తానని, కావున ప్రజలు నన్ను ఆశీర్వదించి అఖండ మైన మెజర్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాయదుర్గం తెలుగుదేశం అభ్యర్థి స్థానం నుండి మూడోసారి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి స్థానంకు నాకు అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడికి, యువనేత నారా లోకేష్ బాబుకి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వారు నాపైన ఉంచిన నమ్మకాన్ని ఖచ్చితంగా రాయదుర్గం శాసన సభ స్థానం నుండి అఖండమైన మెజార్టితో విజయం సాధించడానికి నిర్విరామంగా కృషిచేస్తా మన్నారు. ఈ విలేఖర్ల సమావేశంలో పట్టణాధ్యక్షుడు రాజు, కడ్డిపూడి మహబూబ్‌బాషా తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహస్వామి రథోత్సవం

గోవింద నామంతో మార్మోగిన కొండలు - రథోత్సంలో పాల్గొన్న మాజీ మంత్రి కాలవ... ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్ మెట్టు

ప్రత్యేక అలంకరణ ఉన్న స్వామివారు

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఏపిఐఐసి మాజీ ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి

రథోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

భక్తిజన సమూహంలో రథోత్సవాన్ని లాగుతున్న దృశ్యం

రాయదుర్గం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

రాయదుర్గం మండలంలోని మల్లాపురం గ్రామంలో వెలసిన విప్రమలై శ్రీ లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మరథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి వారి 28వ బ్రహ్మరథోత్సవాలో భాగంగా శనివారం శ్రీ స్వామివారికి గౌరవ అధ్యక్షులు రామ్మూర్తిస్వాజీ ఆధ్వర్యంలో శ్రీస్వామివారికి నిత్య కైంకర్యములు, రతంగా హోమం, 11గంటలకు మడుగుతేరు నిర్వహించారు. మగుడు తేరులలో మాజీ ఏపిఐఐసి ఛైర్మెన్ మట్టు గోవిందరెడ్డి దంపతులు పాల్గొనగా అనంతరం విశేష భక్తు జనుల మధ్య మేళతాళాలతో వేద మంత్రచారణలతో జరిగిన బ్రహ్మరథోత్సవంలో మాజీ మంత్రి కాలవ శ్రీని వాసులు పాల్గొని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. మడుగు తేరు రథోత్సవం ప్రారంభ పూజలు బళ్లారి పట్టణానికి చెందిన అనందప్ప శెట్టి, శ్రీనివాసులు శెట్టి కుటుంబ సభ్యులు సేవందించారు. అనంతరం ఆయన ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు పూజిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బీటి తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారి జిఎన్ నరసింహులు, ఉప కోశాధికారి ఎస్ఆర్ఎస్ సత్యనారాయణ, కార్యదర్శి గురు రాఘవేంద్ర, అకౌంటెంట్ వెంకటేశులు, కమిటి సభ్యులు చిన్న తిప్పేస్వామి, గుర్నాథ్‌రెడ్డి, కమలాక్షుడు, రామిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న ఎంపి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కళ్యాణ దుర్గం నియోజకవర్గం పట్టణ పరిధిలో శ్రీరామస్వామి రథోత్సవం సందర్భంగా స్వామివారిని అనంతపురం పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయ కర్త తలారి రంగయ్య దర్శించుకుని, రథోత్సవంలో పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న ఎంపి

దుర్గం టికెట్‌పై చక్రం తిప్పిన అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఒకరిపై ఒకరు పగతో రగులుతున్న వర్గాలు, ఒకవైపు వచ్చినా పట్టించుకోని టిడిపి అధిష్టానం .. ఫలించిన ఉన్నం ఉమా కలయిక నాకు ఎవరి తోను విబేధాలు లేవు, నేను పార్టీ గెలుపుకోసం కృషిచేస్తా అందరినీ కలుపుకుని పోతా అంటున్న అమిలినేని పేర్కొన్నారు. టికెట్‌ను అమిలినేనికి కేటాయించడంతో పార్టీ నిర్ణయాన్ని స్వాతిస్తున్నామంటున్న టిడిపి, నాయకులు కార్యకర్తలు. నిత్యం టిడిపి టికెట్‌పై జరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలకు చెక్ పెట్టిన అధినేత చంద్రబాబునాయుడు.

అమిలినేని సురేంద్రబాబు

కన్నులపండువగా బొలికొండ శ్రీరంగనాథస్వామి రథోత్సవం

- హాజరైన ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలోని తొండపాడు గ్రామంలో శనివారం శ్రీబొలికొండ రంగనాథస్వామి రథోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, జెడ్‌పిటిసి రాధికాయాదవ్‌తో పాటు వైకాపా కన్వీనర్లు గోవర్ధన్‌రెడ్డి, హుసేన్‌పీరా, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ఇఒ దేవదాస్, ఉత్సవ నిర్వహణ ప్రత్యేక అధికారి పాండురంగారెడ్డి, దేవాలయ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ, దేవస్థానం కమిటీ సభ్యులు, పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తెల్లవారుజామున కళ్యాణకట్ట వద్ద స్వామివారి కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా రథానికి ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. భక్తులు గోవింద నామస్మరణతో రథాన్ని లాగుతూ ముందుకు సాగారు. భక్తులు తమ కోర్కెలు నెరవేరాలంటూ రథ చక్రాల కింద గుమ్మడికాయలు వేస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుమునుపు రంగనాథస్వామి, శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలను రథంపై వుంచి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రంగనాథస్వామి రథోత్సవంలో భారీగా పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిక్కిరిసింది. తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన రంగులరాట్నాలు, జెయింట్‌వీల్ ప్రజలను ఆకట్టుకున్నాయి. తిరుణాలలోని దుకాణాలు వచ్చిన వారితో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజామున శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. తిరుణాలకు పందేరపు బండ్లతో భక్తులు పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి డిపోల నుండి ప్రత్యేకంగా బస్సులను నడిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రథోత్సవంలో మాణిక్య రంగనాథ స్వామి ఆలయ కమిటీచైర్మన్ మాకం శ్రీకాంత్, జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, సివి రంగారెడ్డి, గురుప్రసాద్ యాదవ్, పురుషోత్తంయాదవ్, కౌన్సిలర్లు వరదరాజులు, రమణ, వాల్మీకిశివ, గుత్తి కోట సంరక్షణ సమితి చైర్మన్ విజయభాస్కర్, రమేష్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, వైకాపా నేతలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గుత్తి సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐలు నబీరసూల్, ఆశాబేగం భారీ బందోబస్తు నిర్వహించారు.

శ్రీరంగనాథస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

స్వామివారి రథానికి ఎమ్మెల్యే వైవిఆర్ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వ సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామ రక్ష

- తనకు టికెట్ కేటాయించడమే మహిళ సాధికారతకు నిదర్శనం - హిందూపురం పార్లమెంట్ ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మ

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రభుత్వ సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామ రక్షగా నిలుస్తాయని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అఖండ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని వైఎస్ఆర్‌సిపి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ పేర్కొన్నారు. శనివారం బుక్కపట్నం మండల పరిధిలోని చంద్రాయుని పల్లిలో వెలసిన చెన్నకేశవ స్వామి తడక మహోత్సవంలో ఆమె పాల్గొని మొక్కుకున్నారు. స్వామి వారిని దర్శించుకొని గుడిపరిసరాల్లో కొద్దిసేపు గడిపారు. పార్టీనాయకులను పలుకరిస్తూ వారి యోగక్షేమాలను అడగి తెలుసుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో వాహనాలు వెళ్ళేందుకు వీలు లేక ద్విచక్రవాహనంలోనే ఆమె స్వామి గుడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెప్రభాతవార్తతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలుతో పాటు అనే సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో లబ్ధి చేకూర్చాయన్నారు. తాను హిందూపురం నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో పర్యటిస్తున్నానని, ఎక్కడ చూసిన పార్టీకి ప్రజలో విశేష ఆదరణ ఉందన్నారు. ప్రజలు మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనన్నే రావాలని కోరుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి అన్ని మతాలు, కులాలకు సమానమరువలే నివని, ఈ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసగాలంటే రానున్న ఎన్నికల్లో మరో సారి వై ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రావాలన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో వాలంటీర్లు మరింత ఉత్సాహంతో పని చేయాలని, మూడు మండలాలకుగాను ఇద్దరికి సేవ వజ్ర, 20 మందికి సేవరత్న, 695 మందికి సేవ మిత్ర పురస్కారాలు వచ్చాయన్నారు. అనంతరం అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్‌ఛైర్మన్ లులక్ష్మి నారాయణరెడ్డి, తిప్పన్న, కౌన్సిలర్లు చెరువు బాస్కర్‌రెడ్డి, సాయిగీత, కమీషనర్ అంజయ్య, ఎంపిడిఓ నాగేశ్వర్‌రెడ్డి, మూడు మండలాల కన్వీనర్లు, ఎంపిపిలు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సవిత

.పెనుకొండ తెలుగుదేశం అభ్యర్థిగా సవిత

- సంబరాల్లో తేదేపా శ్రేణులు - కోటపై టిడిపి జెండా ఎగురవేస్తాం - వలస పక్షులతో యుద్ధానికి సంసిద్ధం - టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత

పెనుకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

.పెనుకొండ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగుదేశంపార్టీ కార్యనిర్వహక కార్దదర్శి సవిత ఎ పంకయ్యారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆపార్టీ మొదటి జాబితాను శనివారం విడుదల చేశారు. పెనుకొండ అభ్యర్థిగా సవిత పేరును స్వయంగా చంద్రబాబు చదివారు. ఎదురు చూస్తున్న ఆపార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు సవిత పేరు చంద్రబాబునాయుడు పలకగానే పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద బాణాసంచాలు పేల్చి చంద్రబాబునాయుడు జిందాబాద్, లోకేష్ జిందాబాద్, సవితమ్మనాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

కోటపై టిడిపి జెండా ఎగురవేస్తాం : సవిత – పెనుకొండ తెలుగుదేశం అభ్యర్థిగా ఎంపికన సవిత తన కార్యాలయం నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా బాబయ్యస్వామి దర్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడి నుంచి తన నూతన కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సవిత మాట్లాడుతూ.. పెనుకొండ కోటపై తెలుగుదేశం జెండా ఎగురవేస్తామన్నారు. పెనుకొండను తెలుగుదేశం కంచుకోటగా మార్చి అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. పార్టీలో వర్గ విబేదాలు లేవని అందరినీ కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు. పెనుకొండ గడ్డ తెలుగుదేశం అడ్డా అని ఇక మమ్మల్ని ఆపే దిఏ బిడ్డ అంటూ ధ్వజమెత్తారు. వైసీపీ పాలన ప్రజలందరూ చూస్తున్నారని అభివృద్ధి చేయని నియంత జగన్‌కు రోజులు దగ్గర పడ్డాయని ఆమె మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు టీ గ్లాసులో టి తాగి,సైకిల్ మీద వచిచ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, ఫ్యాన్ ఫీజులు పీకి గుజిరి సామానుకు వేస్తారని ఆమె ఎద్దేవా చేశారు. పెనుకొండలో వైసీపీకి వలస పక్షులుగా నాడు శంకర్‌నారాయణ, నేడు ఉషాశ్రీ వచ్చారన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రమంతా దేదేపా గెలుస్తుందని పెనుకొండలో 50వేల ఓట్ల మెజార్టీతో గెలిచి చంద్రబాబుకు బహుమతిస్తామన్నారు.

నిరుపేదల కోసమే వైయస్సార్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు

- ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురం,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన వైయస్సార్ విలేజ్ క్లినిక్ భవనాన్ని శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక సర్పంచ్ గిరిజమ్మ ఈరన్న అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యేతో పాటు జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,ఎంపిపి ఈరన్న,వైస్ ఎంపిపి కృష్ణమూర్తి,ఎంపిటిసిలు కెంచప్ప, జయరామ్,అధికారులు ఎంపిడిఓ మునిస్వామి,తహశీల్దార్ వెంకట సుబ్బయ్య,పంచాయతీరాజ్ డిఈ మల్లికార్జున,జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి,హేమావతి పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ భార్గవ్,డాక్టర్ జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి గ్రామీణ విలేజ్ క్లినిక్ కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గంలో అన్ని సచివాలయంలోనూ ఈపాటికి భవన నిర్మాణాలు పూర్తి అయ్యేవని అయితే కోందరు సిమెంట్ గోల్మాల్ చేయడం ద్వారా అలస్యమైనట్లు అయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలలో 95 శాతం పూర్తి చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. నవరత్నాలతో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించి అదు కున్నట్లు వివరించారు. మరో సారి జగన్‌ను ముఖ్యమంత్రి చేయాల